స్థాపితం : 1930

LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

జమీన్‌రైతు
పొగతోట, నెల్లూరు - 524 001.
ప్రకటనలకు
98489 66163
98489 66165
99489 95556
చందాలకు
98489 66190

# జమీన్‌రైతు

సంపుటి : 79 సంచిక 3 18-1-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-



D.R. UTTHAMA HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777

# నెల్లూరు నేతలకు నోరు పడిపోయిందేమి?

రాష్ట్ర రాజకీయాలలో నెల్లూరీయులకు ప్రత్యేక విలువ, గౌరవాలు లభించడం అనాదిగా వస్తున్న సాంప్రదాయం. మద్రాసు రాష్ట్రంలో కల్సి వున్నప్పటి నుంచి కూడా ఈ విశిష్టత కొనసాగుతుండినది. బెజవాడ రామచంద్రారెడ్డి, బెజవాడ గోపాలరెడ్డి, ఎసి సుబ్బారెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య, నేదురుమల్లి జనార్ధనరెడ్డి, నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వెంకయ్య నాయుడు వంటి ఉద్దండులు ఎప్పటికప్పుడు రాష్ట్ర రాజకీయాలలో నెల్లూరుకు ఒక ప్రత్యేక గుర్తింపును, గౌరవాన్ని లభింప చేస్తూ వచ్చారింత కాలం. కానీ ఇప్పుడవి ఆవిరైపోతున్న సూచనలు కళ్లముందు కదలాడుతున్నాయి. నెల్లూరంటే ఎవరికీ లెక్కలేనితనం రోజు రోజుకూ పెరిగి పెద్దదౌతున్నది.

ఎంత లెక్కలేని తనం కాకుంటే, నెల్లూరుతో కలుపుకొని గ్రేటర్ రాయలసీమ రాష్ట్రం ఏర్పాటు చేసుకొంటామని కర్నూలు, కడప జిల్లా నేతలు ప్రకటనలు చేస్తారు చెప్పండి?

ప్రత్యేక తెలంగాణా ఇవ్వక తప్పని పరిస్థితి ఏర్పడితే, రాయలసీమకు కూడా విడిగా రాష్ట్రం అడగాలన్నది కొందరు రాయలసీమ నేతల అభిలాష. అది ఆచరణ సాధ్యం కాదని వారికి తెలుసు. తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన అరవై ఏళ్లనాటిది. మద్రాసు నుంచి ఆంధ్ర రాష్ట్రాన్ని విడదీసే సమయంలోనే అది ప్రస్తావనకు వచ్చింది. భాషా ప్రయుక్త రాష్ట్రాల విభజన కోసం ఏర్పాటు చేసిన ఎస్సార్సీ కూడా ఆ మేరకు సిఫార్సు చేసింది. ఆనాటి రాజకీయ పరిస్థితుల వల్ల అది సాధ్యం కాలేదు. అప్పటి నుంచి తెలంగాణా వాసులు వేర్పాటు వాదంతో ఉద్యమాలు చేస్తూనే వున్నారు. వీలు దొరికినప్పుడల్లా గోల పెడుతూనే వున్నారు. రాయలసీమ విషయంలో అటువంటి ప్రస్తావనలు, ఉద్యమాలు, చరిత్రలో ఏమీ లేవు. ఇప్పుడు కొత్తగా పుట్టుకొస్తున్న నినాదం అది. అందులో ఆ ప్రాంతం అభివృద్ధి పట్ల, స్వయం ప్రతిపత్తి పట్ల శ్రద్ధ కంటే, రాజకీయ అధికారం కోసం ఆరాటమే అధికమన్నది నిజం. తెలంగాణా విడిపోతే, మిగిలే ఆంధ్ర రాష్ట్రంలో తమ రాజకీయ ప్రాభవానికి ఆటంకాలు ఎదురౌతున్నాయన్న భయంతో మాత్రమే రాయలసీమ ముఠా నేతలు ఈ వివాదాన్ని రేకెత్తిస్తున్నారు.

తొరవ 14వ పేజీలో

### తెలంగాణా వ్యూహాలు వికటించడంతో...

# కాంగ్రెస్ కొంపకు నిప్పు అంటుకున్నది!

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలనకు రెండవ ఎస్సార్సీ నియమిస్తామని వీరప్పమొయిలీ చేసిన ప్రకటన రాష్ట్ర రాజకీయాలలో దావానలాన్ని సృష్టించింది. ఆయన ప్రకటన చేయడం, తెలంగాణా విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి రచించిన రాజకీయ వ్యూహంలో ఒక భాగం. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో ఈ వేర్పాటువాదాన్ని ఏదో ఒక రకంగా ప్రక్కదారి పట్టించాలన్న ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి రెండవ ఎస్సార్సీ ప్రతిపాదన ప్రస్తావనకు తెచ్చాడు. ఈ ప్రకటనతో తెలంగాణా ఇస్తామని ప్రజలను నమ్మించడానికి, ఇవ్వకుండా దాటవేయడానికి ఉభయతారకంగా పనికి వస్తుందని భావించాడు ముఖ్యమంత్రి. కాని దురదృష్టవశాత్తు ఆ వ్యూహం వికటించింది. ప్రత్యర్థుల నోళ్లు మూయించడానికి చేసిన ప్రయత్నం కాస్త, వారికి వెయ్యేనుగుల బలం సంతరించి పెట్టడానికి ఉపకరించింది. ఒక్క మాటలో చెప్పాలంటే, ఎస్సార్సీ ప్రకటనతో కాంగ్రెస్ పార్టీ తన కొంపకు తానే నిప్పు పెట్టుకున్నది.

ఈ ప్రమాదానికి సహజంగా అయితే టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సమిధ కావాలి. కాని విచిత్రంగా కాంగ్రెస్ పార్టీ నేతలు వైఎస్‌ను రాజకీయంగా ఇరకాటంలో నెట్టడానికి దీన్నొక అస్త్రంగా మలుచుకున్నారు. తొలి శరాఘాతం జైపాల్‌రెడ్డి నుంచి వచ్చి పడింది. తెలంగాణా విషయంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత పోకడ అవలంభిస్తే, రేవటి ఎన్నికలలో తాను పోటీ చేయనని ప్రకటించారాయన. దాని అర్థం, తెలంగాణా ఇవ్వకుంటే పోటీ చేసి వ్యర్థమని. ఆయన కేంద్ర మంత్రి. ఈ మూడున్నరేళ్లలో కాంగ్రెస్ అధికారం వల్ల అన్ని విధాల లబ్ది పొందినవాడు. సోనియాగాంధీతో సహా కేంద్రంలోని అందరు అగ్రనేతలతో సత్సంబంధాలున్నవాడు. ఆయనే అంత మాట అంటే, ఈ మూడున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ నిరాదరణకు గురైనవారు వూరుకుంటారా? జి.వెంకటస్వామి వీరావేశంతో వీధులలోకి వచ్చారు. కేంద్ర మంత్రిత్వం, రాష్ట్రపతి అభ్యర్థిత్వం వంటి

తొరవ 14వ పేజీలో



శుభాకాంక్షలు
అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన
కలువాయి సాగునీటి సంఘం ఎన్నికలలో విజయ ఢంకా మ్రోగించి
అధ్యక్షుడిగా ఎన్నికైన మా మిత్రుడు శ్రీ యం. వి. కృష్ణారెడ్డి గారికి
మా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ...
వారు మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆశిస్తూ...
సి. శ్రీనివాసుల రెడ్డి, యన్. పద్మాకర్‌రెడ్డి, యస్.వి.పి. కుమార్
సదరన్ సైట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఆర్.యస్. పురం, కోయంబత్తూరు.
Hi-tech City
THE JOY OF LIVING
Ph : 0422-2546022

KONA
K.V. Sai Prasad
(AUTO SALES CORPORATION)
Shop No. 7&8, CSC Complex, Near VR College, Nellore - 3.
☎ : 0861-2324572, 2332569

జమీన్ రైతు
పొగతోట, నెల్లూరు - 524 001
సంవత్సర చందా
స్వదేశంలో రూ.200లు

చందన, CMR
సంక్రాంతి మెగా డ్రా
చెవర్లెట్ స్పార్క్ కారు విజేత
సి. సుధామణి
కూపన్ నెం : 151834
బాలాజీనగర్,
నెల్లూరు.

మెగా డ్రాను తీస్తున్న
రాష్ట్ర మంత్రివర్యులు
శ్రీ ఆనం
రామనారాయణరెడ్డి
జిల్లా పరిషత్ చైర్మన్
శ్రీ కాకాణి గోవర్ధనరెడ్డి





డైలీ డ్రా విజేతలకు
బహుమతులు
అందజేస్తున్న
నెల్లూరు శాసన సభ్యులు
శ్రీ ఆనం వివేకానందరెడ్డి

చందన బ్రదర్స్
G.T. రోడ్
నెల్లూరు
Bank Cards Accepted
బంగారు ఆభరణాలు, పెళ్ళిపట్టు
చీరల జంట షోరూమ్స్
HALL MARK
SILK MARK
CMR EXCLUSIVE Silks & Jewels
చందన ప్రక్కన, నెల్లూరు.

ఉత్తరక్రియలు



ఆప్యాయత, ఆదరణ
అనురాగాలతో అందరిని ఆదరించి
మమతానురాగాలు
పంచిన అమృతమూర్తి
మా మామ
శ్రీ పులి బుజ్జయ్య గారు
తేది 14-01-2008 సోమవారం నాడు స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ...
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.
: పెద్దకర్మ :
తేది 24-01-2008 గురువారం
నెల్లూరు, వేదాయపాళెం, మొదటివీధి లోని
మా స్వగృహము నందు జరుగును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.
ఇరగబోయిన శ్రీనివాసరావు గోపిదేశి మస్తానయ్య
ఫోన్ : 0861 - 6520576

### నియోజకవర్గాలు పునర్విభజించినా...

# కానరాని ఉత్సాహం!

జిల్లా రాజకీయ వాతావరణంలో ఒక విధమైన నిరాశ, నిస్పృహలు తాండవిస్తున్నాయి. పునర్విభజన తంటాలు ఒక ప్రక్క, ఓటి వలుకులు మరొకప్రక్క రెండు పార్టీలను నిర్వేదానికి లోను చేస్తున్నాయి. ఇటు కాంగ్రెస్, అటు తెలుగుదేశం వాదులలో ఎంత మాత్రం ఉత్సాహం కన్పించడం లేదు. ఏ మాత్రం రాజకీయ ఉద్వేగాలు ప్రదర్శితం కావడం లేదు.

పునర్విభజన ఖాయం అని తేలిపోయింది. దానివల్ల నెల్లూరు జిల్లా ఒక అసెంబ్లీ స్థానాన్ని కోల్పోయింది. సంఖ్య 11 నుంచి 10కి దిగజారింది. అంటే ఎవరో ఒకరు సీటు వదులుకోక తప్పదన్న మాట. వారెవరు అన్నది ప్రశ్న. ఈ ప్రక్రియలో అదృశ్యమైపోయిన నియోజకవర్గాలు - అల్లూరు, రాపూరు. రాపూరు ప్రక్కనే నెల్లూరు రూరల్ అనే కొత్త నియోజకవర్గం వచ్చి చేరింది కాబట్టి, రాపూరు నుంచి పోటీ చేసే వారు ఈ కొత్త స్థానం తమదని అడిగే అవకాశం లభిస్తున్నది. అల్లూరు అభ్యర్థులు మాత్రం అయోమయంలో పడిపోయారు. కాంగ్రెస్ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, తెలుగుదేశం నుంచి బీదా సోదరులు ఎక్కడో ఒక చోట ఆశ్రయం వెతుక్కోవాలి. ఈ దృష్టితోనే విష్ణు చాలా కాలం నుంచి కావలి మీద వాలిపోయి వున్నాడు. ఏదో ఒకరకంగా అక్కడి ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మను ఒప్పించి, ప్రక్కకు తప్పించి, తాను టిక్కెట్ తెచ్చుకోవాలన్నది ఆయన ప్రయత్నం. బీదా సోదరులు కూడా అదే పని చేయక తప్పదేమో.

తతిమా నియోజకవర్గాలలో కూడా పరిస్థితి ఏమంత సాఫీగా లేదు. రాపూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు రూరల్‌కి రావాలి. అయితే ప్రక్కనే సోదరుడు వివేకానంద రెడ్డి వున్నాడు. ఆయన మీద జనంలో ఎంతటి తీవ్ర వ్యతిరేకత వున్నదీ తెల్సిన సంగతే. ప్రక్క ప్రక్కనే అన్నదమ్ములుగా తాము పోటీ చేస్తే, అన్నగారి ప్రభావం వల్ల, తాను బలై పోతానేమోననేది ఆయన భయం. ప్రత్యామ్నాయం - సర్వేపల్లికి వలస పోవడం. అక్కడి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డి కూడా పునర్విభజన వల్ల గందరగోళంలో చిక్కుకున్నాడు. జెకె రెడ్డి ద్వారా ఆయన కుటుంబానికి బాగా పట్టు వున్న ఇందుకూరుపేట మండలం విడిపోవడం; తమకు ఏ మాత్రం పరిచయం లేని మనుబోలు, పొదలకూరు మండలాలు వచ్చి కలవడం వల్ల ప్రభాకరరెడ్డికి సంకట పరిస్థితులు నెలకొంటున్నాయి. పూర్తిగా ఆనం వారి మీద ఆధారపడి ఎన్నికలలో పోటీ చేయాలి. అది ఎంత ప్రమాదకరమో, ఆనం వారి చరిత్ర తెలిసినవారికంతా చెప్పకుండానే అర్థమౌతుంది. ఆనం రామనారాయణరెడ్డికి సర్వేపల్లి ఇచ్చి, తాను నెల్లూరు రూరల్‌లో పోటీ చేస్తే ఎట్లా వుంటుంది అన్న ఆలోచన చేస్తున్నట్లున్నాడు ప్రభాకరరెడ్డి. ఆ ప్రతిపాదన ఆనం వారికి కూడా సమ్మతం కావచ్చు.

తెలుగుదేశానికి సంబంధించి సర్వేపల్లి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఈ మార్పులకు భయపడడం లేదు. మనుబోలు మండలం, వెంకటాచలంలోని కనుపూరు ఫిర్కా అనాదిగా తెలుగుదేశం ప్రాబల్య ప్రాంతాలు కాబట్టి, తనకు ఇబ్బంది వుండకపోవచ్చునన్నది ఆయన ధీమా.

అయితే తెలుగుదేశానికి సంబంధించి కోవూరు నియోజకవర్గ అభ్యర్థి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇరకాటంలో ఇరుక్కున్నాడు. ఆయనకు బాగా బలమున్న కోవూరు ప్రాంతాలు ప్రక్కకు కదలిపోయాయి, ఏ మాత్రం పరిచయం లేని ఇందుకూరుపేట వచ్చి కల్సింది. ఇక్కడ గెలవడం సంగతి దేముడెరుగు, కనీసం ప్రచారం చేసుకోవాలన్నా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మీద ఆధారపడక తప్పదు. కానీ గత నెల రోజులుగా ఆయన మీద కయ్యానికి కాలు దువ్వుతున్నాడు ప్రసన్న. తన ఎన్నికకు కీలకం అని తెలిసి పేచీ పెట్టుకొంటున్నాడు అంటే, కోవూరులో పోటీ చేసే వుద్దేశం లేదన్న మాట. అయితే ఎక్కడకు వలస వెళ్తాడు? వెంకటగిరికా లేక ఏకంగా మరొక పార్టీలోకా? ఏదో ఒక ఆలోచన లేకుండా ప్రసన్న వంటి రాజకీయ అనుభవజ్ఞులు ఇంత తొందరపాటు చూపరన్నది వాస్తవం.

ఆ పార్టీలోనే మరొక పునర్విభజన బాధితుడు ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి. రాపూరు తప్ప మరెక్కడా పనికి రాడాయన. ఇప్పుడా నియోజకవర్గం లేదు. నెల్లూరు వంటి చోట్లకు వచ్చి పోటీ చేయాలనుకోవడం సాహసం అవుతుంది. చేద్దామన్నా టిక్కెట్ రావడం కష్టం.

లోక్‌సభ స్థానానికి సంబంధించి ప్రస్తుత ఎమ్పీ పనబాకలక్ష్మి కూడా ఇటువంటి సంకటాన్నే ఎదుర్కొంటున్నారు. నెల్లూరు స్థానం జనరల్‌కు మారిపోయింది. జనరల్ స్థానంలో రిజర్వుడ్ అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చే సాంప్రదాయం కాంగ్రెస్‌లో లేదు. ప్రక్కనే వున్న తిరుపతికి వెళ్దామా అంటే, అక్కడి ఎమ్పీ చింతామోహన్‌ను కాదని తనకు టిక్కెట్ ఇచ్చే అవకాశం ఎంత మాత్రం లేదు. ఢిల్లీ వర్గాలలో చింతామోహన్ ప్రాబల్యం చాలా ఎక్కువ. దానితో తనకు అసలు అవకాశం రాకుండా పోతుందేమోనన్న భీతి ఆమెను ఇప్పటినుంచే వెన్నాడుతున్నది. తన మీద కక్షతోనే నెల్లూరు స్థానాన్ని జనరల్ చేయించారని అక్కసు పడుతున్నది. గూడూరు వంటి చోట్ల నుంచి శాసనసభకు పోటీ చేయడం లేదా చిత్తూరు వంటి దూర ప్రాంతాలకు వలస వెళ్లడం మాత్రమే ఆమెకు మిగిలిన మార్గం.

ఇదిట్లా వుంటే పునర్విభజన సాకుగా చూపి కొంత మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు ఎగనామం పెట్టా

తొరువ 14వ పేజీలో

# ఎస్సీ కార్పొరేషన్ ఎవరి కోసం?

జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారికి ఆర్థికంగా చేయూత నివ్వాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో షెడ్యూల్డు కులాల కో-ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసింది.

షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారికి సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తున్నాయి. కోట్ల రూపాయల నిధులు విడుదలవుతున్నా ఎస్సీలకు ఆశించిన మేర సంక్షేమ అభివృద్ధి పథకాలు అందడం లేదు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో వున్నా ఎస్సీల జీవితాలు అంధకార బంధురంగానే వుంటున్నాయి.

## అమలౌతున్న పథకాలు

జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పథకాలు, భూమి కొనుగోలు పథకం, పండ్ల తోటల పెంపకం, మైనర్ ఇరిగేషన్, నిరుద్యోగ యువతీ యువకులకు వృత్తి విద్య కోర్సులలో శిక్షణ, పారిశుధ్య కార్మికులకు పునరావాసం, మైక్రోక్రెడిట్ వంటి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి.

పై పథకాలతో పాటు జాతీయ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు బ్యాంకులతో నిమిత్తం లేకుండా నేరుగా స్వయం ఉపాధి పథకాల ఏర్పాటు కోసం లక్ష రూపాయల నుంచి ఐదు లక్షల రూపాయల వరకు రుణ సౌకర్యం కల్పించడం జరుగుతున్నది. నేరుగా రుణాలు అందించే ఎస్ఎస్ఎఫ్‌డిసి పథకం మంజూరుకు గత రెండు సంవత్సరాల నుంచి మంచి డిమాండ్ ఏర్పడింది. ఈ పథకం కింద లబ్దిదారుడిని ఎంపిక చేయాలంటే పదవ తరగతి ఉత్తీర్ణులై, సంవత్సరాదాయం 22వేలు మించకుండా 40 సంవత్సరాలలోపు వయస్సు తప్పని సరిగా వుండాలన్న నిబంధన వుంది. అయితే ఈ పథకం ద్వారా నేరుగా రుణాలు అందుతున్నందున అధిక శాతం 25-35 సంవత్సరాల వయస్సు కలిగిన యువతీ యువకులే దరఖాస్తులు చేసి, ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకుల ద్వారా సిఫార్సు చేయిస్తున్నారు.

దీంతో పదవ తరగతి ఉత్తీర్ణులై 40 సంవత్సరాలు వయస్సు కలిగిన వారు ఈ పథకం కింద ఎంపిక కాలేక పోతున్నారు. దరఖాస్తు చేసిన వారందరిలో ఎక్కువ వయస్సు నిండిన వారిని ఎంపిక చేయక పోవడంతో వారికి ఎస్సీ కార్పొరేషన్ ఎటువంటి సంక్షేమ పథకాలు మంజూరు చేయలేక పోతున్నది. దీంతో నిరుద్యోగులు మరింత ఆర్థికంగా దెబ్బతినడంతో పాటు మానసికంగా కుంగి పోతున్నారు.

## బ్యాంకులతో సమన్వయం లేదు

బ్యాంకు లింకేజీ ద్వారా అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలు కూడా లక్ష్యాలు సాధించడం లేదు. ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు బ్యాంకులతో సమన్వయం కొరవవడం వల్ల రుణాల మంజూరుకు బ్యాంకు అధికారులు ముందుకు రావడం లేదు.

బ్యాంకు లింకేజీ ద్వారా అమలు చేసే పథకాలకు సంబంధించి ముందుగా లబ్దిదారుల ఎంపిక జరగాలి. ఇందుకు గ్రామస్థాయిలో గ్రామ సభను నిర్వహించి అర్హులైన వారిని ఎంపిక చేయాలన్న ప్రభుత్వ నిబంధన వుంది. గ్రామస్థాయిలో నిర్వహించే గ్రామ సభకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సంబంధిత బ్యాంకు అధికారి, సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి తప్పని సరిగా హాజరుకావాల్సి వుంటుంది. అందరి సమక్షంలోనే ఎటువంటి అపోహలకు తావు లేకుండా గ్రామసభను నిర్వహించాలి. గ్రామసభను నిర్వహించినా గ్రామంలోని కొందరు బ్యాంకు రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించలేదన్న నెపంతో బ్యాంకు అధికారులు మిగిలిన వారికి రుణాలు మంజూరు చేయడానికి నిరాకరిస్తుంటారు. ఇటువంటి తరుణంలో అధికారులు మరింత చొరవ చూపి బ్యాంకు అధికారులతో పలు దఫాలు చర్చించి ఎస్సీలకు రుణాలు ఇప్పించేందుకు కృషి చేయాలి.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు షెడ్యూల్డు కులాల అభివృద్ధికి ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయల నిధులు విడుదల చేస్తున్నా అవి ఎక్కడకు వెళ్తున్నాయన్న ధర్మ సందేహాన్ని కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, రాష్ట్ర మంత్రులు రామనారాయణరెడ్డి, రాజ్యలక్ష్మమ్మ జిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో వ్యక్తం చేసి అందర్నీ ఆశ్చర్యపర్చారు.**

అధికారులు మాత్రం తమకు ఎందుకొచ్చిన తంటా అనుకొని బ్యాంకు అధికారులు ఎంపిక చేసిన వారికే రుణాలు మంజూరు చేసేటట్లు ప్రతిపాదనలు తయారుచేసి ఎస్సీ కార్పొరేషన్‌కు పంపి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాలలోని ఎస్సీలకు సంక్షేమ పథకాలు దక్కకుండా పోతున్నాయి.

ఇక భూమి కొనుగోలు పథకం, పండ్ల తోటల పెంపకం, మైనర్ ఇరిగేషన్ పథకాల మంజూరులో ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయ సిబ్బంది లబ్దిదారుల రక్తాన్ని జలగల్లా పీల్చేస్తుంటారు. భూమి కొనుగోలుకు సంబంధించి మండల తహశీల్దార్ నుంచి ప్రతిపాదనలు వస్తాయి. ఈ ప్రతిపాదనలను పరిశీలించి జాయింట్ కలెక్టర్ చేత భూమిని తనిఖీ చేయించి మార్కెట్ ధర ప్రకారం ధర నిర్ణయిస్తారు. ప్రభుత్వం 60 వేల రూపాయలు మాత్రమే కేటాయించడంతో 60వేలకు వచ్చే భూములను ఎకరా గానీ, అర ఎకరా గానీ కొనుగోలు చేస్తారు. ఈ పథకం భూమి లేని ఎస్సీలకు వర్తింప జేయాలి. ఇందుకు నిధులు పుష్కలంగానే వున్నా ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు ఈ పథకం పట్ల పూర్తి అవగాహన లేకపోవడంతో ప్రభుత్వ సంకల్పం నెరవేరకుండా పోతున్నది. రికార్డులలో మాత్రం ఎస్సీల సంక్షేమానికి కోట్ల రూపాయలతో అభివృద్ధి పథకాలు అమలు చేసినట్లు నమోదు చేస్తారు.

## లబ్దిదారుల జాబితా లేదు

2006-07 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 14 కోట్ల రూపాయల నిధులు సంక్షేమ పథకాల కోసం విడుదల చేసింది. ప్రభుత్వం విడుదల చేసిన 14 కోట్ల రూపాయలను ఏ పథకాలకు కేటాయించారో, ఎంత మంది లబ్ది పొందారో అన్న వివరాలు ఎస్సీ కార్పొరేషన్ అధికారుల వద్ద లేవు.




ఎవరికీ పోబిడి లేకుండా కోట్లాది రూపాయల నిధులు మింగేస్తున్న నెల్లూరు ఎస్సీ కార్పొరేషన్.

అసలు జిల్లాలో ఎంత మంది ఎస్సీలు వున్నారు. వారిలో ఎంత మందికి రుణ సదుపాయం కల్పించి ఆర్థిక చేయూత నిచ్చారు, ఇంకెంత మందికి రుణాలు ఇచ్చి ఆదుకోవాలన్న దిశగా ఏనాడూ అధికారులు ప్రణాళికలు రూపొందించలేదు. గతంలో బ్యాంకుల ద్వారా, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందిన వారి పరిస్థితి ఎలా వుందన్న దానిపై కూడా పర్యవేక్షణ చేసే వారు కరువయ్యారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయడానికి తుది నిర్ణయం ఈ శాఖకు ఛైర్మెన్‌గా వ్యవహరించే జిల్లా కలెక్టర్ తీసుకుంటారు. జిల్లా కలెక్టర్ ముందస్తు అనుమతి లేకుండానే రుణాలు మంజూరు అవుతున్నాయి. పారిశుధ్య పని చేసే వారికి చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకునేందుకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ అనుమతితో 10వేల నుంచి 20వేల రూపాయల వరకు నేరుగా మంజూరు చేయవచ్చు.

గతంలో జిల్లా కలెక్టర్‌గా పని చేసిన రాజశేఖర్ హయాంలో మాత్రమే పాకీ పనివారికి నేరుగా రుణాలు మంజూరయ్యాయి. అనంతరం రాజశేఖర్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిసిపి.రాజు బదలీ కావడంతో రుణాలు మంజూరు చేయడం నిలిపేశారు. పాకీ పనిచేసే వారు దారిద్ర్యరేఖకు మరింత దిగువన వుండడం వల్ల వీరికి రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంకర్లు ముందుకు రారన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం నేరుగా రుణాలు అందించడానికి శ్రీకారం చుట్టింది.

దీనికి సంబంధించి నిధులకు ఎటువంటి కొరత లేకున్నా పథకం మాత్రం మూలన పడిపోయింది. ప్రస్తుతం మైక్రోక్రెడిట్, ఎస్ఎస్ఎఫ్‌డిసి పథకాలకు మంచి గిరాకీ ఏర్పడడంతో కార్యాలయ సిబ్బందికి కూడా రెండు చేతులా సంపాదన దొరుకుతున్నది. గ్రామీణ ప్రాంతాలలో స్వయం సహాయక గ్రూపులకు చెందిన సభ్యులకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల వంతున మైక్రోక్రెడిట్ పథకం ద్వారా అందిస్తారు.

గత సంవత్సరం నుంచి మైక్రోక్రెడిట్ రుణాలు మంజూరు చేయక పోవడంతో సుమారు మూడు వేల దరఖాస్తులు పెండింగ్‌లో వున్నాయి. రుణాల కోసం దరఖాస్తు చేసిన పొదుపు గ్రూపు లీడర్లు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకొనే దిక్కు లేదు.

ఈ సెక్షన్ చూసే గుమస్తా కార్యాలయం బయట కొంత మంది దళారులను ఏర్పాటు చేసుకొని వారి ద్వారా దండకాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఒక్కో పొదుపు గ్రూపు నుంచి రెండు వేల రూపాయలు వసూలు చేస్తున్నారు.

సీనియారిటీ ప్రకారం ముందుగా దరఖాస్తు చేసిన పొదుపు గ్రూపుకు రుణాలు మంజూరు చేయాలి. నిబంధనను పాటించకుండా ఎవరు మామూళ్లు అందజేస్తే వారికి ముందుగా రుణం మంజూరు చేస్తున్నారు. ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది కో-ఆపరేటివ్, రెవిన్యూ శాఖల నుంచి డిప్యుటేషన్‌పై ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యాలయంలో ఏ పని కావాలన్నా దళారులను ఆశ్రయించక తప్పడం లేదు. కార్యాలయ పనితీరును పర్యవేక్షించేందుకు పరిపాలనాధికారి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌లు వున్నా వారికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎటువంటి బాధ్యతలు అప్పచెప్పక పోవడంతో ఖాళీగా కూర్చుని వేల రూపాయల జీతాలు తీసుకుంటున్నారు. అంతే కాకుండా కొత్తగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నాగలక్ష్మికి సంక్షేమ పథకాలు, ఎస్సీల జీవన విధానంపై పూర్తి అవగాహన లేకపోవడంతో కార్యాలయ పరిస్థితి అస్తవ్యస్తంగా తయారయ్యింది.

ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చిన శాసనసభ షెడ్యూల్డు కులాల సంక్షేమ కమిటీ ఛైర్మెన్ గంగారామ్ కూడా ఎస్సీ కార్పొరేషన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల అసంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. కమిటీ ఛైర్మెన్ అడిగినా పూర్తి వివరాలు చెప్పలేక ఎస్సీ కార్పొరేషన్ ఇ.డి తడబడింది.

జిల్లాలోని ఎస్సీలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుంది.

జమీన్‌రైతు
పొగతోట, నెల్లూరు - 524 001
సంవత్సర చందా
స్వదేశంలో రూ.200లు
విదేశాలకు రూ.1000లు
వివరములకు
ఫోన్: 0861 - 2327354
సెల్: 98489 66190

# లక్ష్మయ్య బూతు పంచాంగం

ఆత్మకూరు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు ఎంతటి ఉద్రేకపరుడో ప్రజలందరికీ తెలుసు. అటు అధికారులను, ఇటు ప్రత్యర్థులైన నాయకులను నోరారా తిట్టడం ఆయనకు అలవాటు. గుండె ఆపరేషన్ చేయించుకొన్న తర్వాత కొంత కాలం శాంతంగా వుంటుండినాడు. ఏమైందో ఏమో ఇటీ

### కోపమెందుకు వచ్చిందో?

వల ఆత్మకూరులో జరిగిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశానంతరం జరిగిన విలేకరుల సమావేశంలో తిరిగి తనదైన శైలిలో బూతు పంచాంగం విప్పాడు. మహిళా నాయకులున్నారని కూడా చూడకుండా బండబూతులు తిడుతూ ఊగిపోయాడు. జడ్పీ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డిని తిట్టిపోస్తూ, అదే వూపులో విలేకర్లపైనా చిందులు తొక్కాడు. ఆత్మకూరు డాక్టర్ అనంత పద్మనాభరెడ్డి, కాంగ్రెస్ నేతలు నర

తొరవ 14వ పేజీలో



నెల్లూరు అయ్యప్ప దేవస్థానంలో మకరజ్యోతిని దర్శిస్తున్న భక్తులు.

# వరద కిరోసిన్ స్వాహా!

జిల్లాలో ప్రభుత్వం అందించే కిరోసిన్ సక్రమంగా అందక ప్రజలు అల్లాడి పోతున్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా కిరోసిన్ సరఫరా అవుతుంది. పౌర సరఫరాల అధికారులు ప్రతి నెల కిరోసిన్ విడుదల చేశామని చెబుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాలలోని చౌక దుకాణాల డీలర్లు మాకింకా

### డీలర్లు, అధికార్ల చేతివాటం

రాలేదని అంటుండడంతో ప్రజలు కిరోసిన్ అందక ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో గత అక్టోబర్ నెలలో కురిసిన భారీవర్షాలకు ముంపునకు గురైన ప్రాంతాల వారికి ప్రభుత్వం ఉచితంగా 5 లీటర్ల వంతున కిరోసిన్, 20 కిలోల వంతున బియ్యం పంపిణీ చేసింది. ఇవి బాధితులకు అందకపోయినా డీలర్లు, అధికార్లకు కాసుల వర్షం కురిపించాయి. ఈ వ్యవహారంలో రెవిన్యూ అధికార్లకు కొంత ముట్టజెప్పి డీలర్లు భారీ

తొరవ 14వ పేజీలో

# ఆత్మకూరు దాహార్తి తీరేదెన్నడు?

అంగట్లో అన్నీ వున్నా... అల్లుడి నోట్లో శని అన్న చందంగా వుంది ఆత్మకూరు పట్టణంలో రక్షిత నీటి పథకం వ్యవహారం. ఆత్మకూరు ప్రజల దాహార్తిని తీర్చేందుకు రెండవ విడత నీటి పథకం క్రింద మంచినీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మంచినీటి పథకానికి అవసరమైన నిధులు విడుదలయ్యాయి. అయినా రక్షిత నీటి పథకం నిర్మాణపనులు నత్తనడకన సాగుతూ ఇప్పుడప్పుడే ప్రజలకు అందుబాటు అయ్యేలాలేదు. ఆత్మకూరు పంచాయితీ పాలకవర్గం ప్రణాళికాబద్ధంగా వ్యవహరించకపోవడం వల్ల అభాసుపాలైంది. పథకం

### నత్తనడకన మంచినీటి పథక నిర్మాణం

మంజూరు కాగానే పట్టణంలోని సుందర్‌నగర్‌లో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించాలని గుంట త్రవ్వారు. తీరా ఆ స్థలం వివాదాస్పదమై కోర్టులో వుందని తేలడంతో గుంటను పూడ్చేశారు. అలఘునాథ స్వామి దేవాలయం దగ్గర ట్యాంకును నిర్మించదలచినా అక్కడ కూడా కొన్ని అడ్డంకుల ఏర్పడ్డాయి. దీంతో నిధులున్నా త్వరితగతిన ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం జరుపలేక పంచాయితీ నవ్వులపాలైంది. మూడు దశాబ్దాల క్రితం ప్రారంభించిన మంచినీటి పథకం పెరిగిన జనాభాకు నీటిని సరఫరా చేయలేక పోతుంది. గత మూడేళ్లుగా బొల్లినేని కృష్ణయ్య ఔదార్యంతో

తొరవ 14వ పేజీలో




అమెరికా గ్యాంటనామోలో నిర్వహిస్తున్న జైలు మూసివేయాలని నెల్లూరులో ప్రదర్శన చేస్తున్న ఎస్ఐఓ కార్యకర్తలు.



భోగిరోజు బట్టల కొనుగోలుదార్లతో కిటకిటలాడుతున్న నెల్లూరు సండే మార్కెట్.

# యల్లాయపాళెం సొసైటీలో స్వాహా

ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడన్నట్టుగా వుంది యల్లాయపాళెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిస్థితి. ఈ సొసైటీ సంవత్సరానికి రెండు కోట్ల టర్నోవర్‌తో లాభాల్లో వుంది. ఈ సహకార సంఘంలో గుమస్తాగా పని చేసే ఆదిశేషారెడ్డి బకాయి నిధులు మూడు లక్షల రూపాయలు రైతుల నుంచి వసూలు చేసి దిగమింగాడు. ఈ విషయాన్ని ఆలస్యంగా తెలుసుకొన్న డైరక్టర్లు, సిబ్బంది, రైతులు

### గుమస్తానే ఈ పని చేశాడు

అధ్యక్ష, కార్యదర్శులను నిలదీయడంతో ఎట్టకేలకు ఆదిశేషారెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. మూడు లక్షల రూపాయలు దిగమింగిన ఘనుడు ఆదిశేషారెడ్డిని సొసైటీ అధ్యక్షుడు గండవరపు రామచంద్రారెడ్డి ఏరికోరి తెచ్చి నియమించుకోవడం విశేషం.

### కలువాయి నీటి సంఘం

కలువాయి మేజర్ నీటి సంఘాన్ని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకొంది. నీటి సంఘం అధ్యక్షునిగా మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి ఎన్నికయ్యాడు. మొత్తం 12 మంది సభ్యులున్న



నెల్లూరు రంగడి గుడిలో గోదాదేవి కళ్యాణానికి ముందు ఊరేగింపు.

# తాయత్తు పేరుతో దగా!

తాయత్తులిస్తామని ప్రజల మూఢ నమ్మకాలను ఆధారం చేసుకొని నయవంచన చేసే దగాకోరులు ఇటీవల కాలంలో ఎక్కువయ్యారు. నమ్మించి వంచించడం వీరి పని. అల్లూరులో ఇలాంటి సంఘటన చోటుచేసుకొంది. అల్లూరు రాయాజివీధిలో వుంటున్న లక్ష్మమ్మ వద్దకు నాలుగు రోజుల క్రితం ఓ యువకుడు వచ్చి ఆరోగ్యం బాగుపడడానికి తాయత్తు ఇస్తానని నమ్మబలికాడు. మోసగాడి మాటలు ఆమె నమ్మి బంగారు నగ, ఐదు పిడికెళ్ల బియ్యం బాక్సులో వేసి మూతపెట్టి మూడు గంటల తర్వాత పెట్టె తెరచి చూడాలని చెప్పడంతో కళ్లు మూసుకొని లక్ష్మమ్మ

### అల్లూరులో మోసపోయిన మహిళ

ప్రార్థించసాగింది. ఇదే సమయంలో ఆ అపరిచితుడు నగలతో ఉడాయించాడు. పెట్టె తెరచి చూసుకొన్న లక్ష్మమ్మ జరిగిన మోసాన్ని గ్రహించి నాలుగు సవర్ల బంగారం పోయిందని లబోదిబోమంటూ వాపోవడం జరిగింది. ఇలాంటి సంఘటనలు ఎన్ని జరిగినా ప్రజలు మాయగాళ్ల మాటలు నమ్మి వారి వలలో పడుతుండడంతో బంగారం దోచుకొని వెళ్లడం దగాకోరులకు సులువవుతుంది.

# దారితప్పిన విద్యార్థి సంఘాలు

నెల్లూరులోని విద్యార్థి సంఘాలకు చందాల పేరుతో డబ్బులు వసూలు చేసుకోవడం ఓ దందాగా మారింది. విద్యార్థి సమస్యలపై న్యాయమైన పోరాటాలు చేయాల్సిన విద్యార్థి సంఘాలు ఆ పని మాని స్వలాభం కోసం వాటి నేతలు పరితపిస్తున్నారు. నెల్లూరులో మెజార్టీ విద్యార్థి సంఘాలకు విద్యార్థులు నాయకత్వం వహించడం లేదు. చదువుసంధ్యలేని సోదాలు వీటికి నేతృత్వం వహిస్తున్నారు. విద్యార్థి సంఘాల నేతలమంటూ నగరంలోని ప్రముఖ స్కూళ్లు, కళాశాలకు వెళ్లి సభలు, సమావేశాలున్నాయని పెద్ద మొత్తంలో చందాలు డిమాండ్ చేస్తున్నారు. అడిగినంత ఇవ్వకుంటే స్కూళ్ల యాజమాన్యాలను ఏదో రకంగా ఇబ్బంది పెడుతున్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మూలపేటలో నడిపే స్కూల్‌కు వెళ్లిన ఎస్ఎఫ్ఐ నేతలు చందా అడిగారట. ఆయన ఇవ్వను అనేసరికి అదనుకోసం ఎదురుచూసి క్రిస్టమస్ రోజు స్కూల్ నడుపుతున్నారన్న సాకుతో ఆ స్కూల్‌పై దాడికి పూనుకొన్నారు. స్వకులస్థుడని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎన్.ఎస్.యు.ఐ. విద్యార్థి సంఘ నేతను చేసిన వ్యక్తి సిటీ బస్సుల్లో చెకింగ్. ఇతను కొన్ని విద్యా సంస్థల దగ్గరకు వెళ్లి చేస్తున్న దౌర్జన్యాలు అన్నిన్నికావు. చదువుకోవడానికి తాము కార్పొరేట్ కళాశాలలో చేరితే ధర్నాలు, ప్రదర్శనలకు రమ్మని కొన్ని

### చందాల వేటలో చండాలపు పనులు

తొరవ 14వ పేజీలో

# నగరం నిండుగా బెల్ట్ షాపులు

నెల్లూరు నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రజలు మంచినీటి కోసం కటకటలాడుతున్నారు తప్ప; మందు బాబులకు మద్యం మాత్రం ప్రతి సందులో అందుబాటులో వుంది. నెల్లూరు నగరంలో బ్రాందీషాపుల సంఖ్యకు మూడింతలు అంటే 200 పైగా బెల్ట్‌షాపులు బ్రహ్మాండంగా నడుస్తున్నాయి. బెల్ట్‌షాపుల మూలంగా వీధుల్లో శాంతి భద్రతలు సమస్యలు, జులాయిల మూలంగా రచ్చులు జరుగుతున్నా అడిగేవారు లేరు. బెల్టు షాపులు పెరిగేకొద్దీ ఎక్సైజ్ సివిల్ పోలీసులకు మాముళ్లు పెరుగుతుండడంతో ఈ విషయం వైపే వారు దృష్టి సారించడం లేదు. గుడి, బడి వైద్యశాలల సమీప ప్రాంతాల్లో మద్యం దుకాణాలుండరాదని ఖచ్చితమైన నిబంధనలున్నా, వీటి ప్రక్కనే బెల్ట్‌షాపులు బ్రహ్మాండంగా నడుస్తున్నా అడిగే వాడే లేరు. ప్రతి మద్యం షాపుకు అనుబంధంగా ఇన్ని బెల్ట్‌పాపులు పెట్టుకోవచ్చుని ఎక్సైజ్ పోలీసులే వీరికి సలహా ఇస్తున్నారు. నగరంలో మెజార్టీ శాతం బెల్ట్

### ప్రోత్సహిస్తున్న ఎక్సైజ్ సివిల్ పోలీసులు

తొరవ 14వ పేజీలో



నెల్లూరు భక్తవత్సలనగర్‌లో బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం జరిగిన సభలో మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు. వేదికపై ఆంజనేయరెడ్డి, సినీ నటుడు సాయికుమార్, సురేష్‌రెడ్డి, కరణం భాస్కర్, ఈశ్వరయ్య తదితరులు.

# అధికారం మాదే... అద్వానీనే ప్రధాని!

భావిభారత ప్రధాని ఎల్.కె. అద్వానీయేనని బిజెపి జాతీయ నాయకుడు ముప్పవరపు వెంకయ్యనాయుడు జోస్యం చెప్పారు. 13 తేదీ నెల్లూరు భక్తవత్సలనగర్‌లో నూతనంగా నిర్మించిన బిజెపి కార్యాలయాన్ని వెంకయ్యనాయుడు ప్రారంభించి అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాధించింది. సోనియాగాంధీ, రాహుల్ గాంధీలు ఎన్ని రోడ్‌షోలు నిర్వహించినా ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారు. గుజరాత్‌లో నరేంద్ర మోడీపై కాంగ్రెస్ కూటమి, మీడియా మూకుమ్మడిగా వ్యతిరేక ప్రచారం చేసినా, కథనాలు వ్రాసినా మోడీ విజయాన్ని నిలువరించలేకపోయారు. అభివృద్ధిని చూసి జనం ఓట్లేశారు. కేంద్రంలోని యుపిఏ ప్రభుత్వం అన్నింటా వైఫల్యం చెందింది. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో లేవు. దేశభద్రత, ఉగ్రవాదాన్ని అరికట్టడంలో ఘోరంగా విఫలమయ్యారు. నెల్లూరు నగరంలో చుట్టుప్రక్కల జరిగిన అభివృద్ధి ఎన్‌డిఏ ప్రభుత్వ హయంలో జరిగిందే. ఈ ప్రభుత్వ వైఫల్యానికి వెంకటేశ్వరపురంలో కడుతున్న ఫ్లైఓవర్ బ్రిడ్జినే సజీవ సాక్ష్యమని వెంకయ్య నాయుడు చురకలంటించారు.

సినీనటుడు, డైలాగ్‌కింగ్ సాయికుమార్ మాట్లాడుతూ వెంకయ్యనాయుడు జిల్లాలో పార్టీ అభివృద్ధి చెందాలి. దీనికిగాను పార్టీ కార్యకర్తలు శ్రమించాలి. సినీనటులు రాజకీయాల్లోకి వచ్చి ఏమిచేయలేరని కొందరు విమర్శించడం బాధాకరం. ఎంజిఆర్, ఎన్టీఆర్, జయలలిత సినీనటులుగా రాణించి, రాజకీయాల్లోకి వచ్చి ప్రజల మన్ననలు అందుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాటి ఆంజనేయరెడ్డి, సురేష్‌రెడ్డి, కరణం భాస్కర్ పాల్గొన్నారు. భక్తవత్సలనగర్‌లోని బిజెపి కార్యాలయాన్ని రాజీవ్ హత్య అనంతరం ధ్వంసం చేశారు. చాలా రోజుల తర్వాత ఈ ప్రాంతంలో కార్యాలయాన్ని పునర్నిర్మించడం పట్ల ఆ పార్టీ కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### వెంకయ్య నాయుడు జోస్యం


## చతుర్ధ వర్ధంతి



కీ॥శే॥ కలవకూరు వెంకమ్మ గారు
స్వర్గీయ కలవకూరు వెంకటరెడ్డి (KVR) గారి సతీమణి
వ్యవస్థాపకులు : కెవిఆర్ బ్రదర్స్, నెల్లూరు
మరణం : 19-01-2004

అమ్మ అనే పదానికి నిర్వచనంగా,
అనురాగానికి ప్రతిరూపంగా
మా హృదయాలలో ప్రేమ పుష్పాలు పూయించిన అమృతమూర్తి
స్వర్గీయ కలవకూరు వెంకటరెడ్డి (KVR) గారి సతీమణి

**శ్రీమతి కలవకూరు వెంకమ్మ గారి**

**చతుర్ధ వర్ధంతి (19-01-08) సందర్భంగా**
వారి పవిత్ర ఆత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము...

...కెవిఆర్ కుటుంబ సభ్యులు

### ఎమ్మెల్యే సహకారంతో కోట్ల రూపాయల విలువ చేసే

# కార్పొరేషన్ స్థలం స్వాహా!

మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి కూతవేటు దూరంలో కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలం ఆక్రమణలకు గురైంది. మునిసిపల్ కార్పొరేషన్‌కు దాతలు అందజేసిన ఈ స్థలం నగర ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డికి సన్నిహితుడిగా చెప్పుకొనే పడవల సుధాకర్ ఆక్రమించుకొన్నాడు. ఈ విషయం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్, ఇతర అధికారులకు తెలిసినా కూడా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నగర ఎమ్మెల్యే అండదండలతో ఆక్రమించడం వల్ల అధికారులు ఎవ్వరూ కూడా ఆ స్థలం వైపు కన్నెత్తి చూడడం లేదు. దాతలు దాతృత్వంతో అందజేసిన విలువైన స్థలాలను అధికారులు నిర్లక్ష్యంగా గాలికి వదిలేయడంతో రాజకీయ పలుకుబడి గల్గిన వ్యక్తులు నగరంలో యధేచ్ఛగా దురాక్రమణ చేసేస్తున్నారు. నెల్లూరు నగరానికి చెందిన మేనకూరు శ్రీదేవమ్మ 1969లో 125 అంకణాల స్థలం అందులోని పక్కా భవనాన్ని వైద్య ఆరోగ్యశాఖకు దానం చేసింది. అప్పట్లో ప్రస్తుతం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం వున్న ప్రాంగణంలో జిల్లా ఆస్పత్రి వుండేది. ఈ ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చిన రోగులు వుండేందుకు శ్రీదేవమ్మ భవనాన్ని అందజేశారు.



ముందుకు కనిపించే ఈ భవనం వెనుకనున్న 125 అంకణాల స్థలాన్ని దురాక్రమించి ఇళ్లు కట్టుకొన్నారు.

తర్వాత పాత పెద్దాస్పత్రిని ఇక్కడ నుంచి తరలించి దర్గామిట్టలో దాతల సహకారంతో నిర్మించిన నూతన భవనంలోకి మార్చడం జరిగింది. దాత అందజేసిన ఈ భవనాన్ని మునిసిపల్

తొరవ 14వ పేజీలో



# దేవుళ్లకు దొంగల భయం

దేవుడు, దయ్యాలకు భయపడని కలికాలపు రోజులివి. అందువల్లనే జిల్లాలోని ప్రముఖ దేవాలయాల్లోని దేవుళ్లు, దొంగల దెబ్బకు గజగజ వణికిపోవాల్సి వస్తుంది. జిల్లాలోని దేవాలయాల్లో భయం భక్తి లేకుండా దొంగతనాలు చేసిన దొంగలు ప్రస్తుతం క్రైం బ్రాంచ్ పోలీసుల అదుపులో వున్నారు. వీరి వద్ద నుంచి పంచలోహ దేవతా విగ్రహాలను స్వాధీన పరుచుకొన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రాచీన విగ్రహాలకు మంచి ధర పలుకతుండడంతో పురాతన దేవాలయాలపై దొంగల కళ్లు పడ్డాయని ఇటీవల జరిగిన దొంగతనాలు రుజువు చేస్తున్నాయి. అనంతసాగరం చెరువు కట్ట సమీపంలో వున్న దేవాలయాన్ని దొంగలు ధ్వంసం చేసి విగ్రహాలను బంగారాన్ని దోచుకెళ్లారు. ఈ తరహాలోనే వింజమూరు సమీపంలోని నల్లగొండ గ్రామ దేవాలయంలోని విగ్రహాలను కూడా దొంగలు పట్టుకెళ్లారు. ఐదేళ్ల క్రిందట కోట దేవాలయంలోని పురాతన విగ్రహాలు అదృశ్యమయ్యాయి. చిట్టమూరులో 1994

**మీకే దిక్కులేనప్పుడు జనానికి దిక్కెవరు స్వామి?**

తొరవ 14వ పేజీలో

# చేతికందుతున్న విద్యుత్ తీగలు



నెల్లూరు నగరంలో విద్యుత్ స్థంబాలపైని తీగలు యమపాశాల్లా దర్శనమిస్తున్నాయి. ఎక్కడ చూచినా కిందకు జారి చేతికి తగిలేలా వుంటున్నాయి. ఇళ్ల మధ్యలో హైపవర్ విద్యుత్ తీగలు వెళ్తున్నా పట్టించుకొనే వారే లేకుండా పోయారు. కూలిపోయేందుకు సిద్ధంగా వున్న విద్యుత్ స్తంభాలు, ప్రమాదకరంగా వుండే ట్రాన్స్‌ఫార్మర్లు ట్రాన్స్‌కో సిబ్బంది, అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ఎన్టీఆర్ నగర్, వాసవీనగర్, రాంజీనగర్, లక్ష్మీపురం, నవాబుపేట, వేపదరువు, గుర్రాల మడుగుసంఘం తదితర ప్రాంతాలలో ఇళ్ల మధ్య హెచ్‌టి లైన్లు వెళ్తుండడంతో పలు సందర్భాలలో ప్రజలు ప్రమాదాలకు గురైనారు. మరికొన్ని ప్రాంతాలలో కంచె లేకుండా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం, ఫ్యూజ్‌లు క్రిందికే అమర్చడంతో స్కూలుకు వెళ్లే విద్యార్థులు, విద్యుత్‌ఘాతానికి గురైన ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. రోడ్డువక్కన విద్యుత్ స్తంభాలను మార్చే సమయంలో వాటిని పూర్తిగా తొలగించక పోవడం వల్ల సగం వరకు వున్న దిమ్మెలు వాహన చోదకులకు ఇబ్బందికరంగా మారాయి. ఈ వ్యవహారాలపై స్పందించే అధికారులే లేకుండా పోయారు.




ఏ దేశ మేగినా ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని, 'జమీన్‌రైతు'ను
మరువక పోవడం
నెల్లూరీయుల సాంప్రదాయం

**పాఠకులకు ప్రత్యేక కానుక**

డెబ్బయ్ తొమ్మిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో కొంగ్రొత్త కానుకగా "సమయ్" అలారం టైమ్ పీస్ అందిస్తున్నాము.

1-12-2007 నుండి 31-3-2008 మధ్య
సంవత్సర చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

**సంవత్సర చందా రూ.200**

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు స్కీమ్ కాలపరిమితి ముగిసేలోగా మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

**జమీన్‌రైతు**

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 0861-2327354

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక

*Enjoy a Day out*

*at*

# GRAND WORLD

• Water Park • Laser Shows • Food Courts • Indoor & Outdoor Amusement

## HOTEL & AMUSEMENT PARK











**KARAKAMBADI ROAD, TIRUPATI**

**Tel : 0877-2281956 /57**

Guest Rooms & Restaurant also Available

# కార్పొరేషన్‌లో అవినీతి తాండవం!

గ్రామీణ ప్రాంతాలకు మండల కార్యాలయం ఏ విధంగా కేంద్ర బిందువుగా వుంటుందో నెల్లూరు నగర ప్రజలకు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం అన్ని పనులకు కేంద్ర బిందువుగా వుంటుంది. ఆస్తిపన్నులు, కొళాయి పన్నులు చెల్లించడం నుంచి జనన, మరణ ధృవీకరణ పత్రాలు పొందడం, వృద్ధాప్య పెన్షన్లు తీసుకోవడం వరకు అన్ని పనులకు నగర ప్రజలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లాల్సి వుంటుంది. వివిధ పనుల నిమిత్తం ఇక్కడకు వచ్చే ప్రజల అవసరాలను గుర్తించి సకాలంలో పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులు, సిబ్బందిపై వుంటుంది.

అయితే ఇక్కడ పరిస్థితులు మాత్రం ఆ విధంగా లేవు. అటెండర్ దగ్గర నుంచి అధికారి వరకు చేతులు తడపకుంటే నెలలు, సంవత్సరాలు గడిచినా పనులు మాత్రం పూర్తికావు. ఒక సామాన్య వ్యక్తి తన గోడును వెళ్లబోసుకునేందుకు మున్సిపల్ కమీషనర్‌ను కలవాలన్నా తలుపు దగ్గరుండే దఫేదార్ చేతులు తడపాలి. లేకుంటే కమీషనర్ ఛాంబర్‌లోకి అనుమతించడు.

కొళాయి పన్ను, ఇంటి పన్ను తగ్గించి రికార్డులలో నమోదు చేయడానికి బిల్లు కలెక్టర్‌లు, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్‌లు అధిక మొత్తాన్ని డిమాండ్ చేస్తుంటారు. ప్రతి ఆరు నెలలకోసారి ఇంటి యజమానులు ఆస్తిపన్ను చెల్లించాల్సి వుంటుంది. అలాగే నూతనంగా నిర్మించిన గృహాల స్థాయి, నిర్మాణాలను బట్టి ఆస్తిపన్ను నిర్ణయించాలి. దీనికంటే ముందుగా ఆయా డివిజన్‌ల బిల్లు కలెక్టర్‌లు, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్‌లు నూతనంగా నిర్మించిన పక్కా భవనాలను పరిశీలించి కొలతలు తీయాలి. బిల్లు కలెక్టర్‌లు కొలతలు తీయడానికి వెళ్లిన సమయంలో ఇంటి యజమానులతో బేరసారాలు కుదుర్చుకొని తక్కువ మొత్తంలో ఇంటిపన్ను చెల్లించే విధంగా కొలతలు తీస్తున్నారు.



ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్న కార్పొరేషన్ కార్యాలయం.

తక్కువ విస్తీర్ణంలో భవనాలు నిర్మించినట్లు రికార్డులలో పొందుపరిచి మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఉదాహరణకు నూతనంగా నిర్మించిన భవనానికి ఆరు నెలలకు రెండువేల రూపాయలు ఇంటి పన్ను చెల్లించాల్సి వుంటే దానిని ఏడు వందల రూపాయలుగా నిర్ణయించేస్తున్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కూడా బిల్లు కలెక్టర్లు, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్‌లు ఇచ్చిన కొలతలనే యధాతధంగా ఆమోదించడంతో వీరి అవినీతి, అక్రమాలకు అడ్డుఅదుపు లేకుండా పోతుందనాలి. ఈ మామూళ్లతోనే నెలల తరబడి జీతాలు రాకున్నా ఎటువంటి ఇబ్బంది లేకుండానే వీరు బతికేస్తున్నారు. జనన, మరణ ధృవీకరణ పత్రాలు 21 రోజులలోపు ఉచితంగా అందజేయాల్సివున్నా కుటుంబ సభ్యుల నుంచి 150 నుంచి 200 రూపాయల వరకు ముక్కుపిండి వసూలు చేసుకుంటున్నారు మున్సిపల్ సిబ్బంది.

ఎక్కువగా ఈ కార్యాలయానికి జనన, మరణ ధృవీకరణ పత్రాల కోసం ప్రజలు వస్తుంటారు. ధృవీకరణ పత్రాల జారీ కోసం కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటుచేసి సిబ్బందిని నియమించారు. ఈ కౌంటర్‌లో విధులు నిర్వహించాల్సిన సిబ్బంది అందుబాటులో వుండకుండా పోతున్నారు. దీంతో ఇక్కడకు వచ్చేవారు గంటల తరబడి సిబ్బంది కోసం నిరీక్షించాల్సి వస్తున్నది. పరిపాలనా పరంగా పాలకవర్గం, అధికారులు పూర్తిగా సిబ్బందిపై పట్టుకోల్పోయారు.

ప్రతి నెల అందజేస్తున్న వృద్ధాప్య వితంతు పెన్షన్‌ల పంపిణీ చేసే క్రమంలో కూడా లబ్ధిదారుల నుంచి మామూళ్లు దండుకుంటున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రతి చిన్నపని జరగాలన్నా గుమస్తాల చేతులు తడపాల్సిందే. అధికారుల పర్యవేక్షణ లేకపోవ

తరువ 14వ పేజీలో

సినిమా సమీక్ష

అల్లూరు రహీం

# ఒక్కమగాడుతో చౌదరికి సోకిన బాలకృష్ణ ఫ్లాప్ వైరస్!

గతంలో సీతారామరాజు, లాహిరి లాహిరి లాహిరిలో, సీతయ్య, దేవదాసు వంటి విజయవంతమైన చిత్రాలు తీసిన దర్శకుడు వైవిఎస్ చౌదరి, బాలకృష్ణ హీరోగా స్వంతంగా నిర్మించిన ఒక్కమగాడు చిత్రం ప్రేక్షకులను నిరాశపర్చింది. వైవిఎస్ చౌదరి చిత్రాల్లో చక్కని స్క్రీన్‌ప్లే, వీనుల విందైన సంగీతం, భావస్ఫోరకమైన పాటలు, నటీనటుల నిండు నటన వుంటుంది. కానీ ఒక్కమగాడు చిత్రంలో పైన పేర్కొన్న అంశాలేవీ కనిపించవు. పైపెచ్చు భారతీయుడు, అపరిచితుడు, సర్దార్ పాపారాయుడు చిత్రాల్లో కాపీ చేసిన సన్నివేశాలు లెక్కలేనన్ని కనిపిస్తాయి. ఇంటర్వెల్ వరకు నడిచే స్క్రీన్‌ప్లేకు జనానికి పిచ్చిపట్టి సినిమా హాళ్ల నుంచి బయటకు పరుగెడుతారు. హీరోయిన్లు అనుష్క, నిషాకొఠారి; చిలకలూరిపేట డ్యాన్సర్లకన్నా హీనంగా కట్టుబొట్టుతో కనపడి, మాట్లాడే అలగా మాటలకు కుటుంబ సమేతంగా చిత్రానికి వెళ్లిన వారు తలవంచుకోక తప్పదు. పరమరోతగా చింతపల్లి రమణ వ్రాసిన మాటల్లో హీరోను వుద్దేశించి హీరోయిన్ చెప్పే వీడో ఫాస్ట్ ఫుడ్ టిఫిన్ సెంటర్, బాడీలోని టాప్ టెన్ అందాలు ఇచ్చేస్తున్నాను. కింద దిగే ముల్లంటే ఇష్టం. ఈ మాటలకే చెడిపోవాలనిపిస్తుంది; గలీజుగా వున్నాయి. చిత్రంలోని ఏడు పాటల్లో చిత్ర ప్రారంభంలోని దేవాది దేవా, సిమ్రాన్‌పై చిత్రీకరించిన నన్ను పాలింప పాటలు మాత్రమే బాగున్నాయి. మిగతా ఐదు పాటల్లో రెండు పాటలపై రచయిత చంద్రబోస్ ఓ కొత్త ప్రయోగం చేసి జనం తల బొప్పికట్టేలా చేశాడు. రేనీయబ్బా... క్యారేసాలరా పాటలో తిట్టు కవిత్వం; అ,ఆ,ఇ,ఈ,ఉ,ఊ,ఏ పాటలో గుణింతాలు, సంధులు, సమాసాలతో చేసిన వ్యర్థ ప్రయత్నానికి మణిశర్మ ఒకటిన్నర దెబ్బ సంగీతం కొట్టాడు. ఘరానా రాముడులోని సూపర్ హిట్ పాట పట్టుకో.... పట్టుకో పట్టుచీర రీమేక్‌కు కర్ణకఠోరంగా మ్యూజిక్ కంపోజ్ చేస్తే, చిత్రీకరణలో దర్శకుడు హీరోయిన్లకు పేలికలు కట్టి పెద్దాపురం డ్యాన్సర్లను తలపింప జేశాడు.


'ఒక్కమగాడు' చిత్రంలో బాలకృష్ణ, అనుష్క.

కొన్నిచోట్ల బాలకృష్ణ గొప్పతనాన్ని చాటను వీడు మామూలోడు కాదు; కొన్ని లక్షల మంది గుండె చప్పుడు వంటి డైలాగులను ప్రక్కన క్యారెక్టర్ల చేత చెప్పించాడు. ఒకటి రెండు సన్నివేశాలలో బాలకృష్ణే స్వయంగా నాకు...నో ఆల్టర్నేటివ్... నేను లక్షల్లో ఒక్కడినని చెప్పుకుంటాడు. మరోచోట పాలిటిక్స్ రొచ్చు... ఏమిటీ నీయచ్చు అనే డైలాగ్ కూడా పలుకుతాడు. బాలకృష్ణ చిత్రాల్లో సహజంగా పంచ్ డైలాగులుంటాయి. ఈ చిత్రంలో అటువంటివి లేవు. అయితే స్వాతంత్ర్య సమరయోధుడిగా సర్దార్ పాపారాయుడు చిత్రంలో స్వర్గీయ ఎన్టీఆర్ గెటప్‌లో కాసేపు బాలకృష్ణ కనపడి మంచి నటన ప్రదర్శించాడు. ఇక్కడే బ్రిటిష్ దొర తలనరికిన సన్నివేశంతోపాటు రెండు పాటల్లో కష్టపడి డాన్స్ చేశాడు. కొన్నిచోట్ల మంచి కాస్ట్యూమ్స్ వల్ల ఆయన తెరపై ధగధగలాడుతూ కనపడతాడు. కానీ చిత్రానికి ప్రాణమైన ముసలి గెటప్ 'ఒక్కమగాడు'గా బాలకృష్ణకు సరిగా మేకప్ వేయలేదు. ఆయన భార్యగా సిమ్రాన్‌కు మేకప్ సరిలేదు. భారతీయుడులో కమల్‌హాసన్, సుకన్యలను పోలిన మేకప్ కూడా ఇన్నేళ్లు దాటిన తర్వాత కూడా చేయించలేక పోయాడు దర్శకుడు వైవిఎస్ చౌదరి. మొదటి పాటలో దర్గా, గుడిలో బాలకృష్ణ బూట్లతో కనప

తరువ 14వ పేజీలో

# ఆంధ్రా అమ్మాయి - ముంబాయి అబ్బాయి!



తెలుగమ్మాయి, బాలీవుడ్ హీరోయిన్‌గా స్థిరపడి కాలపురుష్ ద్వారా అవార్డు కూడా పొందిన సమీరా రెడ్డికి జూనియర్ ఎన్టీఆర్‌కు ఏదోవుందని తెలుగు చిత్రాలు అశోక్, నరసింహలో ఆమె నటించే సమయంలో చెప్పు కొనేవారు. ఆ తర్వాత సమీరా ఈ విషయం ఖండించేసరికి ఎన్టీఆర్ తెగ బాధపడి ఇప్పుడిప్పుడు కుదుటపడ్డాడు. ఇదిలా వుండగా సమీరారెడ్డి ముంబాయిలో కొట్లకు పడగలెత్తిన యువకుడు 'శశాంక్ లలాని'తో కలసి తిరుగు తుంది. ఇదేమిటంటే... డేటింగ్ అంటోంది. మరో విషయం ఏమిటంటే ఎయిడ్స్‌పై మీరానాయర్ తీసిన లఘు చిత్రం 'ఎయిడ్స్ జాగో'లో సమీరారెడ్డి నటించింది. ఈ చిత్రం టొరెంటో చిత్రోత్సవానికి వెళ్తుంది. ఈ చిత్రం ప్రమోషన్‌కు కొత్త ప్రియునితో కలసి సమీరా, టొరెంటోకు బయలుదేరింది. బాలీవుడ్ హీరోయిన్లు తమ ప్రియులతో కలసి విదేశీ యాత్రలు చేస్తున్నారని, ఆ పనిలో భాగంగానే సమీరా టొరెంటో వెళ్లిందని గుసగుసలాడుతున్నారు. సమీరా మాత్రం ఈ ప్రచారానికి భయపడడమే లేదు.



# నవనవలాడే ఆపిల్‌ను!

కొత్త సరుకు వస్తుంటే పాత సరుకుకు మార్కెట్‌లో డిమాండ్ తగ్గుతుంటుంది. సినిమా పరిశ్రమలో ఇటువంటి పరిస్థితులు ఇంకా ఎక్కువ. సెక్స్ అప్పీల్ బ్రాండ్ తారలైతే తమ స్థానాన్ని నిలబెట్టుకోను మరింత ఇబ్బందులు పడాలి. కానీ నిషా కళ్ల నేహాధూపియా మాత్రం మరో పదేళ్లవరకు పరిశ్రమలో తనకు ఢోకా లేదంటుంది. నేను రోజూ ఎనిమిది గంటల పాటు ఒళ్లు తెలియకుండా నిద్రపోతాను. అందుకే ఎప్పుడూ తాజా యాపిల్‌లా కనపడుతాను. వీలైనంత ఎక్కువ నీటిని తాగుతుంటాను. దీనివల్ల చర్మంలో నిగారింపు, అందాల్లో బిరుసుదనం కనిపిస్తుంది. మంచి బాడీ మసాజ్ వల్ల బాగా ప్రశాంతంగా నిద్ర పడుతుంది. క్రమబద్ధమైన ఆహారం, తగినంత వ్యాయామం చేస్తాను కాబట్టి నా అందం - ఆకర్షణ ఎప్పుడూ నిత్య నూతనంగా వుంటాయి. ఇవే పదేళ్ల వరకు పరిశ్రమలో తన స్థానాన్ని సుస్థిరం చేస్తాయంటుంది. ఆ మాత్రం ఆత్మ విశ్వాసం లేకుంటే పరిశ్రమలో అడుగు తీసి అడుగు వేయలేంలే నేహా!





# ఫర్జానా, నరేష్ చెట్టాపట్టాల్!

అల్లరి ఫేం నరేష్, సీమశాస్త్రిలో తన సరసన హీరోయిన్‌గా నటించిన ఫర్జానాతో ప్రేమాయణం సాగిస్తున్నట్లు పరిశ్రమలో గగ్గోలుగా వుంది. సీమశాస్త్రి షూటింగ్‌లో వీరు ఎంతో సన్నిహితంగా మెలిగారని యూనిట్ సభ్యులంటున్నారు. ఈ చనువుతోనే నరేష్, బొమ్మనా బ్రదర్స్-చందన సిస్టర్స్ చిత్రంలో తన సరసన ఫర్జానానే హీరోయిన్‌గా ఎన్నిక చేయించాడట. నరేష్ పరిశ్రమలో పెద్ద దర్శకుడు ఇవివి సత్యనారాయణ కుమారుడు. ఈయన పెద్ద కొడుకు ఆర్యన్, హీరోయిన్ నిఖితతో ప్రేమాయణం సాగించగా ఆయన కలగజేసుకొని పుల్‌స్టాప్ పెట్టించాడు. రెండో కొడుకు ప్రేమకథకు ఆయనే విలన్ అవుతాడని అందరూ అంటున్నారు. చూడాలి మరి... ఏమవుతుందో?

శ్రీరామదాసు చిత్రంలో సీతగా నటించి తెలుగు ప్రేక్షకుల మనసులు దోచిన నటి అర్చనకు సినిమాల్లోగాక బయటగూడా దేహ ప్రదర్శన చేయడం ఇష్టం లేదట. కానీ ఆమెను బయట ఎక్కడ చూసినా మోడ్రన్‌గా కనిపిస్తుంది. ఈ విషయమై ఆమెను ప్రశ్నిస్తే; ఎక్స్‌పోజింగ్ రోల్ మాత్రమే వస్తుండడం వల్ల తప్పనిసరి పరిస్థితుల్లో సినిమాల్లో ఈ విధంగా కనిపించాల్సి వస్తుందని బాధపడుతూ చెప్పింది. ఇది బాగానే వుంది; బయట నిండుగా బట్టలేసుకోవచ్చు కదా? కానీ ఆమె పబ్లిక్ పంక్షన్లకు అరకొర బట్టలేసుకొని వస్తుంది. ఇలా రమ్మని ఎవరూ డిమాండ్ చేయరు కదా? త్వరలో విడుదల కాబోతున్న బ్యాంక్ చిత్రంలోనూ హద్దులు దాటి దేహ ప్రదర్శన చేసిన అర్చన గత్యంతరం లేకనే చేశానంటుంది. హీరోయిన్లా... మజాకా? ఏమైనా మాట్లాడుతారు మరి!

# ఆరబోత తప్పడం లేదు!



## పశుక్రాంతి ఏదీ?

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగ స్వామ్యంతో అమలు చేస్తున్న పశు క్రాంతి పథకం నిరుపేదలకు అందడం లేదు. బ్యాంకుల సహకారంతో అమలు చేయాల్సిన ఈ పథకం పట్ల సంబం



ధిత శాఖాధికారులు అంకిత భావంతో పనిచేయడం లేదు. బ్యాంకులలో డిపా జిట్లు వున్నవారికి, సంపన్న వర్గాల వారికి మాత్రమే బ్యాంకు అధికారులు రుణాలు అందిస్తున్నారు. అధికారులు ఈ విధంగా ప్రవర్తిస్తే ప్రభుత్వ సంక ల్పం, లక్ష్యం దెబ్బతినే ప్రమాదం వుంది.

**పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,**
ఎమ్మెల్యే - కోవూరు

### ప్రభుత్వమంటే అధికారులా? మరి ప్రజాప్రతినిధులు ఎవరు??

# డిఆర్సి సమావేశంలో కలిగిన సందేహం!

15 నెలల అనంతరం నిర్వహించిన జిల్లా సమీక్షా కమిటీ (డిఆర్సి) సమావేశం తూతూమంత్రంగా సాగింది. ఈ నెల 10వ తేదిన కలెక్టరేట్ ప్రాంగణంలోని గోల్డెన్ జూబ్లీ హాలులో జిల్లా ఇన్‌చార్జి మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరావు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. సమావేశానికి కేంద్ర మంత్రి పనబాకలక్ష్మి, రాష్ట్రమంత్రులు ఆనంరామనారాయణ రెడ్డి, నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మలతో పాటు జడ్పీఛైర్మెన్ కాకాణి గోవర్ధనరెడ్డి, ఎమ్మెల్యేలు ఆనం వివేకానందరెడ్డి, కొమ్మి లక్ష్మయ్య నాయుడు, పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, పట్రా ప్రకాశరావు, నెలవల సుబ్రహ్మణ్యం ఎమ్మెల్సీలు బొమ్మిరెడ్డి రాఘవేంద్ర, విఠపు బాలసుబ్రమణ్యం, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.



ఉదయం 11 గంటలకు ప్రారంభమైన డిఆర్సి సమావేశం మధ్యాహ్నం మూడు గంటల వరకు జరిగినా జిల్లా అభివృద్ధి గురించి ఎటువంటి నిర్ణయాలు తీసుకోలేక పోయింది. మంత్రి రామనారాయణరెడ్డి మంత్రి పదవి చేపట్టిన తర్వాత జరిగిన తొలి సమావేశమిది. జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు నిధులు కొరత లేన్నప్పటికి అన్ని పథకాలు కూడా ఆశించిన మేరకు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి వేగవంతం చేయాలంటూ అధికారులు, ప్రజాప్రతినిధులను పదే పదే ఆదేశిస్తున్నా అధికారులు మాత్రం పనులపై దృష్టి సారించడంలేదు.

15 నెలల తర్వాత నిర్వహించిన డిఆర్సి సమావేశం ప్రారంభంలో చర్చ వాడి, వేడిగా సాగి అనంతరం చల్లబడిపోయింది.

గృహనిర్మాణంలో జరుగుతున్న అవినీతి, అక్రమాల గురించి ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సంబంధింత శాఖ డిఇ స్పష్టమైన సమాధానం చెప్పలేక తడబడ్డారు. ఎస్సీ కార్పొరేషన్ పనితీరుపై కేంద్రమంత్రి పనబాక లక్ష్మి చాలా ఆవేదన చెందుతూ ప్రశ్నలు అడగడంతో ఆ శాఖ ఇడి నాగలక్ష్మి నీళ్ళు నమిలారు. ఈ సమావేశంలో ప్రభుత్వమంటే అధికారులేనా అని మంత్రులు సంధించిన ప్రశ్నాస్త్రాలు చూసి సందేహం కల్గింది.

## గృహ నిర్మాణంపై పర్యవేక్షణ లేదు.

ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో వున్నతాధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించింది. అధికారులు నిర్లక్ష్యంగా



వ్యవహరించిన కారణంగా కోటి రూపాయల పైబడి స్కాం చోటుచేసుకుంది. సంబంధిత బ్యాంకుల నుంచి సమాచారం అందే వరకు అధికారులు స్కాం గురించి తెలుసుకో లేకపోయారంటే ఏ విధంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారో అర్థమౌతుంది. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరిగితే సహించేది లేదు.

**ఆనం రామనారాయణరెడ్డి,**
సమాచార మంత్రి

## అధికారులు స్పందించడం లేదు!



జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నేను చేసిన సూచనలు సలహాల గురించి అధికారులు పట్టించుకోవడంలేదు. జిల్లాలోని ఎస్సీలలో ఇంతవరకు ఎంతమందికి రుణాలు మంజూరు చేశారు? వారి అభివృద్ధికి ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్న సమాచారం అందజేయాలని నేను పలు దఫాలు కోరినా ఎస్సీ కార్పొరేషన్ నుంచి సమాధానం రావడం లేదు.

**పనబాక లక్ష్మి,** కేంద్ర ఆరోగ్య శాఖ సహాయమంత్రి

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు!



హాస్టల్ భవనాల నిర్మాణం, మరమ్మత్తుల విషయమై అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మంత్రిగా నేను ఆదేశించినా ఏం చేసారో, ఎందుకు చేయలేదో సమాచారం ఇవ్వడం లేదు. ఒక శాఖలోనే కాకుండా అన్ని ప్రభుత్వ శాఖలలో ఇదే తంతు కొనసాగుతున్నది. అధికారులు ఎందుకు ఇలా చేస్తున్నారో అర్థం కావడం లేదు.

**నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ,** రాష్ట్ర మహిళా మంత్రి




# ఉత్తరక్రియలు

మా ఇంటి దీపం, ప్రేమానురాగాలు పంచిన అమృతమూర్తి
మా తల్లి

**శ్రీమతి మారంరెడ్డి ఇందిరమ్మగారు**

తేది 13-01-2008 ఆదివారం స్వర్గస్థులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతిని కలుగజేయమని
భగవంతుని ప్రార్థిస్తూ... శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

**పెద్దకర్మ**

తేది 22-01-2008 మంగళవారం "నిలుపు"
తేది 23-01-2008 బుధవారం "ఎత్తురేవు"
నెల్లూరు జిల్లా, మనుబోలు మండలం, మడమనూరు గ్రామంలోని
మా స్వగృహము నందు జరుగును.

కావున బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

కుమారులు — కోడళ్ళు
మారంరెడ్డి మధుమోహన్‌రెడ్డి — సుప్రజ
ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్
మిడ్‌ఫీల్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
తాడిమెట్ల, హైదరాబాదు.
మారంరెడ్డి ప్రదీప్‌కుమార్‌రెడ్డి — శోభ
ఉపాధ్యక్షులు, మనుబోలు మండల పరిషత్
మనుమలు : రోహిత్‌రెడ్డి, రాహుల్‌రెడ్డి,
గౌతమ్‌రెడ్డి, బలరామ్‌రెడ్డి

చెల్లెలు : మారంరెడ్డి శ్రీదేవమ్మ
మరిది : శ్రీనివాసుల రెడ్డి
కుమారుడు : ప్రమోద్‌కుమార్‌రెడ్డి
కోడలు : యామిని
మనుమరాళ్ళు : యస్మిత, దీక్షిత
అల్లుడు : అప్పురెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి
కుమార్తె : దీపిక
మనుమడు : దీపక్

**శ్రీమతి మారంరెడ్డి ఇందిరమ్మ గారు**

మరణం : 13-01-2008

No. PLG / NL / 9 - 8 / 06

# మత సమైక్యతకు ప్రతీక
# నెల్లూరు రొట్టెల పండుగ













**షేక్. బాషా**

శాఖోపశాఖలై, విభిన్న మతాలుగా విస్తరిల్లినప్పటికీ
అసలు మతం ఒక్కటే... అదే మానవత్వం.
ఏదో ఒకే మతం వుండాలనే అవసరం లేదు.
విభిన్న మతానుయాయులపట్ల మన్నన
సమానభావంకు ప్రతీక నెల్లూరు రొట్టెలపండుగ
వర్ణం, వర్గం, కులం, మతం, జాతి వర్గాలకు అతీతం
నెల్లూరు బారాషహీద్ల దీవెనలు
క్షమత, సమత, మమతలతో కూడిన మానవతకు
నిలువెత్తు దర్పణమైన రొట్టెల పండుగకు
విచ్చేస్తున్న లక్షలాది భక్తులకు

**వినయ పూర్వక స్వాగతాంజలి....**

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.